VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QEAC No. E334
www.victoriaoverseas.com

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 76, పేజీలు - 08
మంగళవారం, ఆగష్టు 19, 2025 వెల: 5 రూ/.

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



## మోదీకి ఫోన్ చేసిన పుతిన్

### - ట్రంప్‌తో చర్చల వివరాలు వెల్లడి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై జరుగుతున్న శాంతి చర్చల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం ముఖ్య వివరాలను, తన విశ్లేషణను



2లో..

## ప్రధాని మోదీతో సమావేశమైన రాధాకృష్ణన్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, సోమవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత, ఎన్డీఏ అభ్యర్థిగా ఎంపికైన రాధాకృష్ణన్‌కు ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు.



2లో..

## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవితలది కీలక పాత్ర

### - తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కీలక పాత్ర పోషించారని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో

2లో..

## లోక్‌సభను వెంటనే రద్దు చేయాలి

### - ఈసీపై 'ఇండియా' కూటమి ఆగ్రహం




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 'ఇండియా' కూటమి సోమవారం నాడు ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఎన్నికల సంఘం(ఈసీ) పక్షపాతంగా వ్యవహరిస్తోందని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిందని ఆరోపించింది. ముఖ్యంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావిడగా ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంపై కూటమి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎస్పీ నుంచి రాంగోపాల్ యాదవ్, ఆర్‌జేడీ నుంచి మనోజ్ ఝా, ఆప్ నుంచి సంజయ్ సింగ్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

2లో..

# గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి

- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరూపించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్ సమీపంలో సీఎం ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు. పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని అభిలాషించారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజులకు ఇచ్చాయని, గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని కొంతమంది చూశారని ఆక్షేపించారు. పాపన్న గౌడ్ చరిత్ర, స్ఫూర్తి, కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్న సీఎం రేవంత్ రెడ్డి, భవిష్యత్తు తరాలు గర్వించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని,

2లో..

## మంగళగిరిలో 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్

### - సీఆర్డీఏ సమావేశంలో సీఎం నిర్ణయం

- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.904 కోట్ల కేటాయింపు
- మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు భూ సమీకరణకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశంలో 9 ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- అమరావతిలోని కీలక ప్రాజెక్టుల కోసం ప్రత్యేక ఎస్పీవీల ఏర్పాటు
- విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా చెరొక 100 ఎకరాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అమోదం తెలిపింది. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు

2లో..

## ఇందిరమ్మ ఇళ్లపై శుభవార్త

### - కీలక ప్రకటన చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇల్లు లేని నిరుపేదల కోసం రేవంత్ ప్రభుత్వం ప్రారంభించినటువంటి ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. లబ్ధిదారులకు పదేపదే సూచనలు చేస్తూ గృహప్రవేశాలు కు సిద్ధం చేస్తున్నారు.

**- భద్రాద్రి శ్రీ రాములవారి సాక్షిగా చారిత్రక ఘట్టం**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ మేరకు తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈనెల 21వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన భద్రాద్రి శ్రీ రాములవారి సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో మరొక చారిత్రక ఘట్టం జరగబోతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

**- రేవంత్ సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలు**

కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలం పాడులో ముఖ్యమంత్రి

2లో..

## కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా ప్రాజెక్టుల్లో జలకళ

### - తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

- గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో జలకళ
- నిండిన ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులు
- మిడ్ మానేరు, ఎల్ఎండీలో పెరుగుతున్న నీటి నిల్వలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టులో నీరు లేకపోయినా, మేడిగడ్డ ఆనకట్ట కుంగినా, అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయలేకపోయినప్పటికీ, రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండటంతో ఉత్తర తెలంగాణలో వరద కాలువలతో పాటు

2లో..

## ఇదొక "చెత్త" సర్కారు

### - ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణాలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.'ఇదొక 'చెత్త' సర్కారు, రాష్ట్ర మున్సిపల్ శాఖ,



2లో..

## సీఎం రేవంత్ రెడ్డితో జాతీయ అవార్డు గ్రహీతల భేటీ

### - పరిశ్రమ అభివృద్ధిపై చర్చ

- భారత సినిమా నిర్మాణానికి హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామన్న సీఎం
- సినీ పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ
- పరిశ్రమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన సినీ ప్రముఖులు



2లో..

## గడ్కరీతో మంత్రి లోకేష్ భేటీ

- ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు
- విజయవాడ, విశాఖల్లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ల నిర్మాణంపై చర్చ
- కుప్పం-హొసూరు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుమతులు కోరిన మంత్రి

**అమరావతి / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు- మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి



2లో..

## నరేంద్ర మోదీతో శుభాంశు శుక్లా భేటీ

### - ప్రధానికి వ్యోమగామి అపురూప కానుక

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసిన భారత వ్యోమగామి, వాయుసేన టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. దేశ రాజధానిలోని ప్రధాని అధికారిక నివాసంలో జరిగిన ఈ సమావేశంలో, శుక్లా ఒక అపురూపమైన కానుకను మోదీకి అందజేశారు. తన చారిత్రాత్మక 'యాక్స్-4' మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లిన త్రివర్ణ పతాకాన్ని ఆయన ప్రధానికి బహూకరించారు.



2లో..

## ఓట్ల చోరీకి 'ఎస్ఐఆర్ ' కొత్త ఆయుధం

### ప్రతి ఒక్కరి హక్కును కాపాడుతాం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను(ఎస్ఐఆర్ను) ఓటు చోరీకి దొరికిన కొత్త ఆయుధంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. 'ఒక వ్యక్తి ఒక ఓటు' అనే హక్కును కాపాడతామంటూ హామీ ఇచ్చారు. అలాగే గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. బిహార్లో ప్రారంభించిన ఓటు అధికార్ యాత్ర ప్రారంభం సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పేర్లు తొలగించిన పలువురిని రాహుల్ గాంధీ కలిశారు.



2లో..

# మోదీకి ఫోన్ చేసిన పుతిన్

మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ మొదటి నుంచి విశ్వసిస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ దిశగా జరిగే అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫోన్ కాల్ అనంతరం ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. “నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసినందుకు, అలస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం వివరాలను పంచుకున్నందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారం కోసం భారత్ నిలకడగా పిలుపునిస్తోంది. ఈ విషయంలో జరిగే అన్ని ప్రయత్నాలకు మద్దతిస్తుంది. రాబోయే రోజుల్లో మా మధ్య చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు. ఈ సంభాషణలో ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పలు ద్వైపాక్షిక అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. గత వారం అలాస్కాలోని ఆర్కిటిక్ వారియర్ కన్వెన్షన్ సెంటర్‌లో పుతిన్, ట్రంప్ మధ్య దాదాపు మూడు గంటల పాటు చర్చలు జరిగాయి. ఈ భేటీలో కొంత పురోగతి సాధించినప్పటికీ, తక్షణమే కాల్పుల విరమణపై ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఈ చర్చలపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందిస్తూ, “పుతిన్, ట్రంప్ మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతిస్తోంది. శాంతి స్థాపనలో వారి నాయకత్వం ప్రశంసనీయం. చర్చలు, దౌత్యం ద్వారానే ముందుకు సాగడం సాధ్యం” అని ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఈ నెల 8వ తేదీన కూడా పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, ఉక్రెయిన్ పరిణామాలపై చర్చించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ఈ నెల 21న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాస్కోలో పర్యటించనున్నారు. అక్కడ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశమై వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై జరిగే అంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

# ప్రధాని మోదీతో సమావేశమైన రాధాకృష్ణన్

ఈ సమావేశంపై ప్రధాని మోదీ ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ, “సీపీ రాధాకృష్ణన్ గారిని కలిశాను. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపాను. ప్రజాసేవలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం దేశానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయన ఇదే అంకితభావంతో దేశానికి సేవ చేస్తారని ఆశిస్తున్నాను” అని పేర్కొన్నారు. ప్రధాని మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నానని రాధాకృష్ణన్ కూడా తన పోస్టులో తెలిపారు.

### - మద్దతు ప్రకటిస్తున్న మిత్రపక్షాలు

మరోవైపు, రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మిత్రపక్షాల నుంచి మద్దతు లభిస్తోంది. బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. “మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం మంచి నిర్ణయం. ఆయనకు జేడీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుంది” అని నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. లోక్‌సభలో 12, రాజ్యసభలో నాలుగు స్థానాలున్న జేడీయూ మద్దతు ఎన్డీఏకు కీలకం కానుంది.

### - ఇతర పార్టీల మద్దతు కోసం ప్రయత్నాలు

ఇతర పార్టీల మద్దతు కూడగట్టే బాధ్యతను బీజేపీ సీనియర్ నేత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు అప్పగించింది. ఈ క్రమంలో ఆయన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు, వైసీపీ అధినేత జగన్ కు ఫోన్ చేసి, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత కావడంతో డీఎంకే మద్దతు కోసం బీజేపీ ప్రయత్నిస్తోంది.

# హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవితలది కీలక పాత్ర

ఆయన మాట్లాడుతూ, హెచ్‌సీఏ అవకతవకల్లో క్విడ్‌ప్రోకో జరిగిందని ఆయన అన్నారు. సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వెల్లడించారు. అన్ని రాష్ట్రాల అసోసియేషన్లు నిబంధనలు పాటించాలని బీసీసీఐ చెప్పిందని వెల్లడించారు. కోర్టుల్లో కేసులు వేస్తూ హెచ్‌సీఏ అవకతవకలకు పాల్పడిందని విమర్శించారు. కమిటీలలో మంత్రులు ఉండకూడదని చెప్పినప్పటికీ, బీసీసీఐ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్ కమిటీలో కేటీఆర్ కొనసాగారని ఆరోపించారు. కేటీఆర్ బంధువు రాజ్ పాకాలకు బీసీసీఐ టికెట్ల కాంట్రాక్టు ఇచ్చారని ఆయన అన్నారు. పదేళ్ల నుంచి ఒకే ఆడిట్ రిపోర్టును ప్రతిసారి కాపీ పేస్ట్ చేసి, దానిని పాస్ చేస్తూ అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం క్లబ్బుల అభివృద్ధికి రూ. 6.10 కోట్లు ఇస్తున్నారని, అయితే టీమ్‌లు లేని క్లబ్బులకు కూడా ఇచ్చారని ఆయన అన్నారు. హెచ్‌సీఏ పరిపాలనా వ్యవహారాలకు కూడా నెలకు రూ. 12 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నెలకు అంత మొత్తంలో ఎలా ఖర్చు చేశారని గురువారెడ్డి ప్రశ్నించారు.

# మంగళగిరిలో 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్

అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటి ఆమోదించింది. మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు.రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్థిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు.

# కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా ప్రాజెక్టుల్లోని జలకళ

మిడ్ మానేరు, ఎల్ఎండీలలో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతున్నట్లు తెలిపింది. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర, ఎగువన గోదావరి పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీకి మూడు రోజులుగా నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం లక్షా 25 వేల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో ఉండగా, ఔట్ ఫ్లో 76,867 క్యూసెక్కులకు పైగా ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 18.92 టీఎంసీలకు చేరుకుంది. ఎల్లంపల్లి గరిష్ఠ నీటి సామర్థ్యం 148 మీటర్లు కాగా, ప్రస్తుతం 147.55 మీటర్లకు చేరుకుంది.

ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాలతో 48,293 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. హైదరాబాద్ తాగునీటితో పాటు ఎన్టీపీసీకి నీటిని విడుదల చేస్తున్నారు. మిడ్ మానేరులో ప్రస్తుతం నీటిమట్టం 309.63 మీటర్లు ఉండగా, 311.14 మీటర్లకు చేరితే ఒక పంపును ప్రారంభిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఇన్‌ఫ్లో ప్రకారం ఎల్లుండి నుంచి పంపింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి

శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని ఆయన నిరూపించారని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనేది రాహుల్ గాంధీ విధానమని, ఆయన పాలసీని అమలు చేయడమే తన బాధ్యత అని అన్నారు. రాహుల్‌గాంధీ సూచనను నూరు శాతం అమలు చేస్తామని, ఆ క్రమంలో సమస్యలు వస్తే పోరాటంలో ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

### - అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరాం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన సర్వే చేశామన్న సీఎం, కులగణన సర్వేలో తప్పులుంటే చూపాలని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరామని, తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పినట్లు వెల్లడించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దన్న రేవంత్, కులగణను తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదన్నారు. ప్రతి 150 ఇళ్లకు ఎన్యూమరేటర్లను పెట్టి బ్లాక్‌గా విభజించామని, 95 వేల బ్లాకుల్లో ఇంటింటి సర్వేను 60 రోజుల్లో చేసినట్లు తెలిపారు. క్షుణ్నంగా, లోతుగా దేశంలో ఏ ప్రభుత్వం కులగణన సమాచారం సేకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56.33 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని, బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్ పెట్టిందని విమర్శించారు.

### - మనకు అడ్డంకిగా మారింది

బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే రిజర్వేషన్లు 70 శాతం వరకు చేరుతాయని, తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చట్టం చేసిందని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారిందని, బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వేదికగా నిరసనలు తెలిపినట్లు గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని, సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోదీ, కిషన్‌రెడ్డిలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన చేస్తున్నారన్న ఆయన, మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని అన్నారు.

### - బలహీన వర్గాలకు అన్యాయం

బీసీ రిజర్వేషన్లలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని, అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గుజరాత్‌లో ముస్లింలకు బీసీ రిజర్వేషన్లను మోదీ తొలగించగలరా? ముస్లిం, వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బీసీ రిజర్వేషన్లే ఉన్నాయని, ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై కోపం ఉంటే వారి మీద ప్రదర్శించాలని, ఆయనపై ఇప్పటికే చాలా కేసులు పెట్టారని అవసరమైతే మరో 4 పెట్టండని అన్నారు. రాహుల్ నమ్మిన సిద్ధాంతాన్ని దెబ్బతీయవద్దని కేంద్రాన్ని కోరుతున్నట్లు ప్రసంగాన్ని ముగించారు.

# లోక్‌సభను వెంటనే రద్దు చేయాలి

### - లోక్ సభ రద్దు చేయాలని మహువా మొయిత్రా డిమాండ్

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గతంలో ఎన్నికల సంఘంలో పనిచేసిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం రూపొందించిన ఓటర్ల జాబితాలో మోసపూరితమైనవని ఆమె ఆరోపించారు. పరిస్థితిని సరిదిద్దడానికి ‘లోక్‌సభను వెంటనే రద్దు చేయాలి’ అని ఆమె సంచలన ప్రకటన చేశారు.

### - నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు : గౌరవ్ గొగోయ్

కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక ఎన్నికల్లో జరిగిన అవకతవకలను ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. “మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య పెరగడంపైనా, మహాదేవపురలో ఓటర్ల జాబితాలో తేడాలపైనా, వీడియో డేటా తొలగింపుపైనా ఈసీ మౌనం వహిస్తోంది. ఎన్నికల సంఘం అధికారులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. విపక్షం చేసిన ఫిర్యాదులను పరిశీలించడం లేదు.” అని గౌరవ్ గొగోయ్ ఆరోపించాడు.

### - బీజేపీ అధికార ప్రతినిధిలా ఈసీ:అరవింద్ సావంత్

శివసేన (యూబీటీ) నాయకుడు అరవింద్ సావంత్ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “ప్రధాన ఎన్నికల కమిషనర్ తీరు చూస్తుంటే, ఆయన బీజేపీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తోంది” అని సావంత్ అన్నారు.మొత్తంగా, ‘ఇండియా’ కూటమి నాయకులు ఎన్నికల సంఘంపై తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వారు హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై శుభవార్త

రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 312 మంది పేదలకు బెండలం పాడు గ్రామంలో ఇల్లు మంజూరు కాగా, వాటిల్లో 72 ఇల్లు పూర్తయ్యాయని, అందులో 27 ఇళ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశం జరగనుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

### - రేవంత్ బహిరంగ సభ

గతంలో భద్రాద్రి రాముని సన్నిధిలోనే ఈ పథకాన్ని ప్రారంభించామని పేర్కొన్న ఆయన భద్రాద్రి నేలపైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం జరగడం చాలా సంతోషదాయకమైన విషయం అన్నారు. ఇక గృహప్రవేశాలు చేసిన తర్వాత మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సక్సెస్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

### - రేవంత్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలన

రేవంత్ రెడ్డి గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లను సందర్శించి, నిర్మాణ తీరును పరిశీలించారు. అలాగే హెలిపాడ్ ఏర్పాటుకు, సభా ప్రాంగణానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు సీఎం రానున్న నేపథ్యంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజల రాకపోకల నియంత్రణ తదితర అంశాల పైన సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# ఇదొక “చెత్త” సర్కారు

ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.’ అని కేటీఆర్ పేర్కొన్నారు. ‘బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్ష, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం ‘ఆర్ఆర్ ట్యాక్స్’ వసూళ్లలో బిజీగా ఉన్నారు..!’ అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నరేంద్ర మోదీతో శుభాంశు శుక్లా భేటీ

మానవసహిత అంతరిక్ష యాత్రలో భారత్ సాధిస్తున్న ప్రగతికి ఈ ఘటన ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా తన అంతరిక్ష యాత్రలోని ఉత్కంఠభరిత క్షణాలను, ఎదురైన సవాళ్లను ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి సుదీర్ఘకాలం అంతరిక్ష కేంద్రంలో గడిపిన అనుభవాలను పంచుకున్నారు. అక్కడ గురుత్వాకర్షణ లేని స్థితిలో మానవ శరీరంపై కలిగే మార్పులు, స్పేస్‌లో వ్యవసాయానికి సంబంధించిన టెక్నాలజీ వంటి కీలకమైన శాస్త్రీయ ప్రయోగాల వివరాలను తెలియజేశారు. ఈ ప్రయోగాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక ‘గగన్‌యాన్’ మిషన్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. శుక్లా సాహసాన్ని, దేశభక్తిని ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. కేవలం సాంకేతిక విజయాన్నే కాకుండా, యువతరంలో స్ఫూర్తిని రగిలించారని అభినందించారు.

మరోవైపు, పార్లమెంటు సైతం శుభాంశు శుక్లా చారిత్రాత్మక విజయంపై ప్రశంసలు కురిపించింది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో శుక్లా మిషన్ ఒక సువర్ణాధ్యాయమని కొనియాడారు. అయితే ఈ ప్రత్యేక చర్చలో ప్రతిపక్షాలు పాల్గొనలేదు. కానీ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ‘ఎక్స్’ వేదికగా శుక్లాను అభినందించారు. “ప్రతి భారతీయుడు గర్వపడేలా శుభాంశు శుక్లా ఈ యాత్రను పూర్తి చేశారు. మన గగన్‌యాన్ కార్యక్రమానికి ఇది ఒక కీలకమైన మైలురాయి” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో జాతీయ అవార్డు గ్రహీతల భేటీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 71వ ‘జాతీయ చలన చిత్ర పురస్కారాలు’ జాబితాను కేంద్రం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు తెలుగు సినిమాలకు ఈసారి పురస్కారాలు వచ్చాయి. 2023లో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్రాలలో అత్యుత్తమమైన వాటిని అవార్డుల కోసం ఎంపిక చేశారు. ఈసారి తెలుగు చిత్రాలకు అవార్డుల పంట పండింది. నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ కు ఎంపికైన టాలీవుడ్ ప్రముఖులు తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా అవార్డ్ విన్నర్స్ ను సీఎం సత్కరించారు.జాతీయ చలన చిత్ర అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు సోమవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు సీఎం అభినందనలు తెలియజేశారు. అవార్డు గ్రహీతలైన ‘భగవంత్ కేసరి’ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ‘హనుమాన్’ దర్శకుడు ప్రశాంత్ వర్మ, ‘బేబీ’ డైరెక్టర్ సాయి రాజేష్, ఫైట్ మాస్టర్స్ నందు తదితరులను శాలువాలతో సన్మానించారు.భారతీయ సినీ నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. సినిమా రంగానికి ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. టాలీవుడ్ లో ప్రస్తుతం నెలకొన్న సమస్యలను వివరించారు. దీనికి రేవంత్ స్పందిస్తూ హైదరాబాద్‌లో సినిమా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ‘హనుమాన్’ నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, ‘బేబి’ నిర్మాత ఎస్కేఎన్, ‘భగవంత్ కేసరి’ నిర్మాత గారపాటి సాహుతో పాటు మరికొందరు పాల్గొన్నారు.

### - ’బలగం’ చిత్ర బృందాన్ని పిలవలేదా.?

అయితే సీఎం రేవంత్ రెడ్డి సత్కరించిన వారిలో ‘బలగం’ టీమ్ లేకపోవడంపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. 71వ నేషనల్ అవార్డ్స్ లో ‘బలగం’ సినిమాలో అద్భుతమైన పాట రాసినందుకు గాను గీత రచయిత కాసర్ల శ్యామ్ బెస్ట్ లిరిసిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. కానీ ముఖ్యమంత్రిని కలిసిన సినీ ప్రముఖులలో కాసర్ల శ్యామ్ కనిపించలేదు. తెలంగాణ నేపథ్యంలో సినిమా తీసిన టీంని ఎందుకు పిలవలేదు? అని కామెంట్స్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని నిర్మాత ఎస్కేఎన్ ను అడగ్గా దురదృష్టవశాత్తు కాసర్ల శ్యామ్ కొడుకు అమెరికాలో ఒక ప్రమాదంలో చిక్కుకున్నాడని, ఆయన అక్కడికి వెళ్ళాడని వివరణ ఇచ్చారు.

# గడ్కరీతో మంత్రి లోకేష్ భేటీ

నితిన్ గడ్కరీకి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడతూ ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు%-%మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్%-%అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్%-%65 కీలక పాత్ర పోషిస్తుందని, ఇప్పటికే మంజూరైన హైదరాబాద్%-%గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు “ఎన్ హెచ్%-%16 వెంట విశాఖపట్నంలో 20 కి.మీ.లు, విజయవాడలో 14.7 కి.మీ.ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్ లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఏఐ, రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగింది. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్ మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు %-% ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్ హెచ్ 544డి, కాకినాడ పోర్టు%-%ఎన్ హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాలి” అని గడ్కరీని కోరారు. బెంగుళూరు%-%చెన్నై (ఎన్ఇ-7) రహదారికి డైరక్టర్ కనెక్టవిటీ కోసం కుప్పం-హోసూరు - బెంగుళూరు నడుమ 56 కి.మీ.ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేశ్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్రం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# ఓట్ల చోరీకి ‘ఎస్ఐఆర్ ‘ కొత్త ఆయుధం

ఆ తర్వాత వాట్సాప్ ఛానల్లో ఈ మేరకు పోస్ట్ చేశారు. ‘ఎస్ఐఆర్ అనేది ఓటు దొంగతనానికి కొత్త ఆయుధం. నా వెనుక నిలబడి ఉన్న ఈ వ్యక్తులు ఆ దొంగతనానికి సజీవ సాక్ష్యం. వారందరూ 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటు వేశారు. కానీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికి వారి గుర్తింపు, ఉనికి భారత ప్రజాస్వామ్యం నుంచి తుడిచిపెట్టుకపోయింది’ అని అన్నారు. వారు ఎవరో తెలుసా అంటూ రైతు, రిటైర్డ్ సైనికుడు రాజ్ మోహన్ సింగ్ (70) , దళిత కూలి ఉమ్రావతి దేవి (35), ధనంజయ్ కుమార్ బింద్ (30), సీతా దేవి (45) ఇలా కొందరి పేర్లను రాహుల్ గాంధీ ప్రస్తావించారు.

### - బీజేపీ ఈసీ కుట్ర

ఎలక్షన్ కమిషన్, బీజేపీ కుమ్మక్కై పేదలపై శిక్ష విధిస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. మన సైనికులను కూడా విడిచిపెట్టలేదని, వారికి ఓటు హక్కు కూడాఉందని విమర్శించారు. ‘సామాజిక వివక్ష, ఆర్థిక పరిస్థితుల కారణంగా వీరు ఈ కుట్రకు ఎదిరించలేకపోతున్నారు. మేం ఇక్కడ వారి కోసం నిలబడి ఒక వ్యక్తి ఒక ఓటు అనే ప్రాథమిక హక్కును కాపాడుతాం. ఇది హక్కులకు సంబంధించిన ప్రశ్న. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంతం కావనివ్వం’ అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, ఆర్జేడీ తేజస్వీ యాదవ్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన ముఖేశ్ సహానీ కలిసి దేవ్కుండ్ సూర్య మందిలో పూజాలు చేశారు. అనంతరం రెండోరోజు యాత్రను ప్రారంభించారు. కుతుంబా నుంచి గయా వరకు ఉండనుం

# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమాభివృద్ధి యజ్ఞంలా పనిచేస్తుంది

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో ఇందిరమ్మ ఇళ్ల గడప పూజ**

**- చీర, సారె అందజేత**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల గడప పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీర -సారె లో భాగంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం యజ్ఞంలా పనిచేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులు, సన్నబియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమం సాధ్యమవుతోందని అన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## యువత, మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

-రాజీవ్ యువ వికాసం - నిరుద్యోగులకు వరం

- ఇందిరా మహిళా శక్తి పథకానికి 20 వేల కోట్లు

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్

- ఘనంగా శ్రీనివాస సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఆది



వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీనివాస సూపర్ మార్కెట్ ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆది మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు."రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సబ్సిడీపై రుణ సదుపాయం కల్పిస్తూ, నిరుద్యోగ యువతను ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది" అని ఆది శ్రీనివాస్ అన్నారు.అలాగే ఇందిరా మహిళా శక్తి పథకం కింద సుమారు రూ.20 వేల కోట్ల నిధులను కేటాయించి, మహిళలను "మహారాణులుగా మార్చే" కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ఆయన వివరించారు. మహిళలకు కోటీశ్వరులుగా మారే అవకాశాలు కల్పించడం, నిరుద్యోగులకు ఉపాధి, సబ్సిడీ రుణాలు అందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతోందని తెలిపారు.అంతేకాక, వేములవాడలో కార్పొరేట్ స్థాయిలో సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేసిన యజమాని శ్రీనివాసును అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహర్ పాషా, వివిధ రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఓబీసీ సెల్ మండల

అధ్యక్షులు అశోక్ గౌడ్




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపిన ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలు ఎవరు కూడా వాగులు,దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వర్షాలు,గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు,వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంకో రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను,సహాయ సహకారాలను పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే చోట కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి వారికి సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

## మైనర్ బాలిక హత్య

ఎవరు లేని సమయం లో ఇంట్లోకి దూరి కత్తి తో దాడి

కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్) అభం శుభం తెలియని ఆరవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను హత్య చేసిన సంఘటన కూకట్ పల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా మక్త క్యాసరం మునిపల్లి కి చెందిన కృష్ణ రేణుక దంపతులకు ఇద్దరు పిల్లలు పెద్ద కూతురు సహస్ర(12) ఒక కుమారుడు తండ్రి బైక్ మెకానిక్, తల్లి ల్యాబ్ టెక్నీషియాన్ గా విధులు నిర్వహిస్తూ సంగీత్ నగర్ లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.కూతురు బోయన్ పల్లి కేంద్రయ విద్యాలయ లో ఆరవ తరగతి చదువుతూ సెలవులు ఉండటం తో ఇంట్లో ఉంది. రోజులనే తల్లి డ్యూటీ కి వెళ్లిపోవడం తండ్రి కొడుకు స్కూల్ కి వెళ్లి టిఫిన్ బాక్స్ ఇచ్చి ఇంటికి వచ్చేసరికి బయట ఘడియ పెట్టి ఉండటం తో తెరిచి చూడగానే కూతురిని రక్తం మడుగుల్లో పడి ఉన్న కూతురు కనపడడం తో శోక తప్త సంద్రం లో మునిగిన తండ్రి, స్థానికులు 108,100కు ఫోన్ చేయగా స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి కి కేసు నమోదు చేసుకొని క్లూస్ టీమ్ సహాయం తో దర్యాప్తు మొదలు పెట్టారు.గుర్తు తెలియని వ్యక్తి లైంగికదాడికి పాల్పడుతున్న సమయం లో బాలిక ప్రతిఘటించడం తో కత్తితో దాడి చేసి నడుచుంటూ వెళ్లినట్టు సీసీ కెమెరాల్లో గుర్తించి గాలింపు చర్యలు మొదలు పెట్టారు.

## బీసీల ఏకత్వమే హక్కుల సాధనకు మార్గం

- ఎమ్మెల్సీ : తీన్మార్ మల్లన్న

-చొప్పదండి నియోజకవర్గం నుండి బీసీ ఉద్యమానికి బలమైన మద్దతు

- చొప్పదండి అసెంబ్లీ బీసీ నాయకులు : తూడి లచ్చయ్య ముదిరాజ్

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి మద్దతు ప్రకటించిన నియోజకవర్గ నాయకులు



గంగాధర (ప్రశ్న న్యూస్)చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన చొప్పదండి నియోజకవర్గం బీసీ నాయకులు తూడి లచ్చయ్య ముదిరాజ్ నేతృత్వంలో నియోజకవర్గం బీసీ నేతలు సోమవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి, బీసీ జేఏసీ (జాయింట్ ఆక్షన్ కమిటీ)ఉద్యమానికి అఖండ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, "బీసీలు ఏకమైతేనే బీసీ హక్కులు సాధ్యమవుతాయి. చొప్పదండి ప్రజలు ఉద్యమంలో ముందుండి పోరాటం చేయాలి" అని పిలుపునిచ్చారు.అనంతరం తూడి లచ్చయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, "మా చొప్పదండి నియోజకవర్గం ప్రాంతం నుంచి బీసీ ఉద్యమానికి విశేషమైన మద్దతును అందిస్తాం. బీసీలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తాం" అని మద్దతు ప్రకటించారు.

## బహుజన ఆత్మగౌరవ యోధుడు సర్దార్ పాపన్న

- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే : సుంకె రవిశంకర్



గంగాధర (ప్రశ్న న్యూస్) తెలంగాణ చరిత్రలో బహుజన ఆత్మగౌరవం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.సోమవారం గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో జరిగిన పాపన్న 375వ జయంతి కార్యక్రమంలో ఆయన స్థానిక గౌడ సంఘ నాయకులతో కలిసి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి రాజవంశాలపై పోరాడి, బహుజన హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని పేర్కొన్నారు.పాపన్న ఆశయాలను కొనసాగించడం ప్రతి తరానికి బాధ్యతగా తీసుకోవాలని, ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే నిజమైన నివాళి అవుతుందని సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు.

## పాపన్న గౌడ్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి

పెద్దగోల్కొండలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు

ఘనంగా నివాళులర్పించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌని శ్రీకాంత్ గౌడ్



రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) మండల పరిధి లోని పెద్దగోల్కొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లోని పెద్ద గోల్కొండ గ్రామం లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ %-%బడుగు, బలహీన వర్గాలను ఏకతా చాటుతూ తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహ గౌడ్, కుమార్ గౌడ్, సాత్విక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలో మృత దేహం కలకలం

మైలార్ దేవులపల్లి పల్లి లో ఘటన



రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) మురుగు కాలువలో మృత దేహం కలకలం సృష్టించిన సంఘటన మైలార్ దేవుల పల్లి లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో దుర్గా నగర్ చౌరస్తా వరద నీటి కాలువలో గుర్తు తెలియని మృత దేహం లభ్యం ఐయ్యింది. మృత దేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడం తో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్నివెలికి తీసి పోస్ట్ మార్టన్ నిమిత్తం ఉస్మానియా మార్చురి కి తరలించారు.కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆ మృతదేహం ఎవరిది.? హత్మ హత్య నా లేదా ప్రమాద వేశాత్తు జరిగిందా అనేది పోలిసుల ధర్యాప్తు లో తెలనుంది.

## పజల గడపకే చేరుతున్న కాంగ్రెస్ సంక్షేమ ఫలాలు - సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు : నాగుల వంశీ గౌడ్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, కొదురుపాక గ్రామంలో సోమవారం చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు నాగుల వంశీ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పందుల స్వప్న కు రూ.46 వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాగుల వంశీ గౌడ్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తూ నేరుగా ప్రజల గడపకే సంక్షేమ ఫలాలను అందించడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనం. ప్రతి లబ్ధిదారుడి ఇంటికే ప్రభుత్వం చేయూత అందిస్తుందనే నమ్మకం కల్పిస్తోంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారు స్వప్న,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డ్ శివకుమార్

అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన జిల్లా పోలీస్ యంత్రాంగం

పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లాలో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్ కి జిల్లా పోలీస్ యంత్రాంగం బాసటగా నిలిచి స్వచ్ఛందంగా (55,000/- రూపాయలు) జమచేసి వారి కుటుంబా సభ్యులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే చేతుల మీదుగా శివకుమార్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి,రమేష్,శివకుమార్ కుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్కూల్ విద్యార్థుల కు ఉచిత పుస్తకాల పంపిణీ

టీం వి ఫర్ యు ఫౌండేషన్



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) రఘునందన్ మామిళ్లపల్లె సహకారంతో టీం వి ఫర్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు 100 మంది విద్యార్థుల కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తుకారం గేట్ అడ్డగుట్ట గవర్నమెంట్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ భానుమతి, ఫౌండర్ రామ్, ఎఫ్ టీ పి సి మీడియా డైరెక్టర్ చంద్రశేఖర్, ఎఫ్ టీ పి సి మీడియా చైర్మన్ కిరణ్, యోగ మాస్టర్ ముత్తు మంజుల, ఉదయ్ కుమార్, శివాజీ, నవనీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు భానుమతి సుంకరి మాట్లాడుతూ "పేద విద్యార్థులకు నోట్స్ బుక్స్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తు సాధించాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కదిరి కుమార్, రామ్ సుంకరి, తన్వి పాల్గొన్నారు.

## మార్వాడికు బగావ్.. తెలంగాణకు బచ్చావ్

మార్వాడి దుకాణలో ఎవరు సామాగ్రి కొనవద్దు

మోండా మార్కెట్ లో దళితుడిపై మార్వాడిల దాడి

ఖండించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



ఓయూ (ప్రశ్న న్యూస్) మార్వాడీలను తెలంగాణలో కొంతమంది రాజకీయ నాయకులు అధికారులు ప్రోత్సహించి తెలంగాణ మన కొరకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని దానికి తోడు మార్వాడీలు అవినీతి అక్రమాలు చేస్తూ అక్రమ దందాలకు పాల్పడుతూ ఇస్తారాజ్యంగా రేట్లు పెంచి ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని కొత్తపల్లి తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణని బాగుపరచాలంటే మార్వాడికు బగావ్ తెలంగాణకు బచావో అన్న నినాదంతో యావత్ తెలంగాణ పోరాడాలని మార్వాడి దుకాణాలలో ఇలాంటి సామాగ్రి కొనవద్దని ఈ సందర్భంగా కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మోండా మార్కెట్ లో రోడ్డుపై పార్కింగ్ విషయంలో ఎస్.కె జూలరి యజమాని, అతని అనుచరులు సాయికుమార్ పై దాడిని ఖండిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 22న బంద్ కు పిలుపునిస్తున్నామని బందులో తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మార్వాడి, రాజస్థాన్ గుజరాతీలు తెలంగాణకు వలస వలస వచ్చి జ్యువలరీ, హార్డ్వేర్, కిరాణా, ఎలక్ట్రిక్ ,స్వీట్, మొబైల్ షాప్ పారిశ్రామిక రంగంలో కూడా విస్తరించి రహదారుల స్థలాలను కొనుగోని అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారని తెలంగాణలో నాసిరకం వస్తువులు విక్రయిస్తూ కోట్లల్లో లాభాలు గడిస్తూ తెలంగాణ కుల వృత్తులను కనుమరుగయ్యేలా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది నీళ్లు, నిధులు, నియమకాలు అలాంటి తెలంగాణను ఎక్కడినుండో వలస వచ్చినా రాజస్థాన్ గుజరాతీలు తెలంగాణ సంస్కృతిని అగౌర పరుస్తున్నారని మండిపడ్డారు. 60 సంవత్సరాలు ఆంధ్ర పెత్తందారుల నుండి తెలంగాణ కాపాడుకుంటే ఇప్పుడు మార్వాడీలు తెలంగాణ దోచుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు మార్వాడి షాపుల్లో వస్తువులు కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.వెంటనే మార్వాడీలు తెలంగాణను విడిచిపెట్టి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దరువు రమేష్, రమేష్, రాజేందర్, శివాజీ, చరణ్, అరుణ్, కుమార్, జలంధర్, రాజు, శ్రీనివాస్, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# గీత దాటితే వాత తప్పదు

**- ధర్పల్లి ఎస్సై కళ్యాణి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దమ్మనపెట్ గ్రామంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా వినాయక చవితిని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎస్సై కళ్యాణి కొన్ని ముఖ్య సూచనలు చేశారు.మండపాల వద్ద టపాకాయలను,ఇతర మందు గుండు సామాగ్రిని ఉంచరాదు.మండపాల వద్ద ఎమర్జెన్సీ ల్యాంప్ ఎప్పుడు అందుబాటులో ఉంచవలెను. మండపాల వద్ద చిన్న బాక్స్ టైపు స్పీకర్లు మాత్రమే వాడాలి డీజేలకు అనుమతి లేదు. మండపాల వద్ద ఎల్లప్పుడు తప్పనిసరిగా ఇద్దరు వ్యక్తులు ఉండాలి.మండపంలోని దీపాలను కింద పడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. ఊరేగింపు సమయంలో బాణసంచా కాల్చరాదు. పై నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఎస్ ఐ కళ్యాణి సూచించారు.

# బహుజనులందరికీ మార్గదర్శి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- పాపన్న ఆశయాలతో యువత ముందుకెళ్లాలి**

**- మండల గౌడ సంఘం అధ్యక్షులు : బొంగాని అశోక్ గౌడ్**

**- బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కేవలం ఒక కులానికే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల కోసం పోరాడిన మహావీరుడని, ఆయన ఆశయాలను యువత నేటి రాజకీయ జీవితానికి మార్గదర్శకంగా తీసుకోవాలని బోయినిపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో 375వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ, "ఆనాటి పాలకుల నిర్బంధాలను ధిక్కరించి ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోరాడిన పాపన్నగౌడ్ స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరం.

రాబోయే ఎన్నికల్లో బహుజనులు ఆయన బాటలో ముందుకు సాగితేనే సత్యసామాజిక న్యాయం సాధ్యమవుతుంది" అన్నారు. ఈ వేడుకలో జిల్లా, మండల గౌడ సంఘం నాయకులు నాగుల సాంబయ్య గౌడ్, పులి హన్మాండ్లు గౌడ్, బాలగోని గోపాల్ గౌడ్, కొండా కనకయ్య గౌడ్, బుర్ర గోపాల్ గౌడ్, మెరుపుల గంగాధర్ గౌడ్, నల్లగొండ వేణుగోపాల్ గౌడ్, బండారి మహేందర్ గౌడ్, పులి లక్ష్మణ్ గౌడ్, మెరుపుల అంజయ్య గౌడ్, బొంగాని దుర్గయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బాలగోని ప్రశాంత్ గౌడ్, రాజు గౌడ్, రాహుల్ గౌడ్, కన్నం సాగర్ ,పెగ్గర్ల శేఖర్, గంగిపల్లి ముని తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి యువతకు మార్గదర్శనం

**- సాయుధ పోరాటంతో బ్రిటీష్ ప్రభుత్వాన్ని కుదిపేసిన యోధుడు - సుభాష్ చంద్రబోస్**

**- బీజేపీ వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**

**- నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి - బీజేపీ ఘన నివాళి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ బీజేపీ శ్రేణులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ "దేశ స్వాతంత్ర్య సమరంలో సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటానికి కొత్త దిశా నిర్దేశం చేసి బ్రిటిష్ పాలకులను కుదిపేశారు. ఆయన త్యాగాలు, ఆత్మస్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం కావాలి" అని పేర్కొన్నారు. యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని నేతాజీ అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోలా కృష్ణసామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, అందం నరసయ్య,బోనాల శివ, మల్లేశం ,రేగుల శ్రీకాంత్ ,రేగుల రాజకుమార్, దేవరాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు పోరాటస్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్...

**- తెలంగాణ ఉద్యమంతోనే మహనీయులు వెలుగులోకి**

**- చరిత్ర తెలియకూడదనే రాజ్యాంగం పట్టుకుంటలేరు**

**- మహనీయుల స్ఫూర్తితో ఎదిగితే కుట్రలు చేస్తున్నరు**

**- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను చంపినట్లే తనను అంతం చేయాలని చూస్తుడ్లు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నవాబులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంథనిలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375ఏండ్ల క్రితమే సర్ధార్ సర్వాయిపాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాసాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని ఆయన వివరించారు. దేశంలో మహనీయుల చరిత్రను తెలియనీయకుండా కప్పి పుచ్చే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని మనం ఆలోచన చేస్తే అర్థం అవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం మూలంగానే అనేక మంది మహనీయులు వెలుగులోకి వచ్చారని అన్నారు. చాకలి ఐలమ్మ, కొమురంభీం, దొడ్డికొమురయ్య, సర్వాయి పాపన్నలాంటి మహనీయులను స్మరించుకోవడానికి ఉద్యమమే కారణం అన్నారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణాన్ని ఏలా సాధించుకున్నామో అదే స్ఫూర్తితో గోల్కొండ ఖిల్లాను సర్వాయి పాపన్న ఏలాడన్నాడు. సర్వాయి పాపన్న వారసుడిగా మంథనిలో తాను బహుజనుల కోసమే ఆరాటపడుతున్నానని, సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తాను మహనీయుల స్ఫూర్తితో ఎమ్మెల్యే అయి రాజులుగా చెలామణి అవుతున్న ఒక కుటుంబ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న ఈ సమాజాన్ని మెల్కొల్పాని తపన పడుతున్నానని అన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో రాజ్యాంగం అర్థం కాకపోవడం, మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగా కేవలం నాలుగేండ్ల మూడ నెలల్లోనే అధికారం కోల్పోయామన్నారు. ఇక్కడ మహనీయుల చరిత్రను తెలియకుండా చేస్తున్నారని, కేంద్రంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతుంటే ఇక్కడ మాత్రం రాజ్యాంగం ముట్టుకోవడం లేదన్నారు. రాజ్యాంగం అర్థం అయితే ఆ కుటుంబం పాలన సాగదనే ఆలోచనలో ఉన్నారని, అసలు రాజ్యాంగం వచ్చేందే బహుజనుల కోసమని, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసమని ఆయన వివరించారు. రాజ్యాంగం లేకపోవడం, స్వాతంత్ర్యం రాకపోవడం మూలంగానే ఆనాడు సర్వాయి పాపన్న ఏడు నెలలే పాలన చేశారన్నారు. ఆతర్వాత ఆయనను ఎలా చంపేశారో అదే రీతిలో తనను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. మహనీయుల చరిత్ర కంటే మా కుటుంబం చరిత్రపైనే చర్చ జరుగాలనే ఆలోచనలోకాంగ్రెస్ పార్టీ ఉందని, ఈ క్రమంలో తాను మహనీయుల వారసుడిగా ముందుకు వెళ్తేంటే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. నాలుగేండ్లు కాదని నలుబై ఏండ్లు అధికారంలో ఉండే దిశగా బహుజనులంతా ఆలోచన చేయాలన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వందశాతం ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని సత్యం, మండల అధ్యక్షులు అయిలి మాట్లాడుతూ.సర్దార్ సర్వాయి పాపన్న మొఘలు సామ్రాజ్య నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు అన్నారు.మొఘలు రాజులు విధించినటువంటి పన్నులు హింసించిన తీరుపై సర్దార్ పాపన్న తిరుగుబాటు చేయడం జరిగింది అని అన్నారు.బడుగు బలహీన వర్గాలను కలుపు కొని గోల్కొండ కోటపైన బహుజన జండా ఎరవేసి గోల్కొండ కోటను ఆస్థానంగా ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట నుండి పరిపాలన చేయడం జరిగింది అని అన్నారు. వారు అనేక కోటలను సామంత రాజులను జయించి బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఆ మహనీయుని స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, రాజిరెడ్డి, గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, ఎరుకల సురేష్, పోగుల సాగర్ గౌడ సంఘం నాయకులు టి.రాజు, పూదరి సమ్మయ్య గౌడ్, మాచిడి మోహన్, పోన్నం చంద్రయ్య, మాచిడి సదాశివ్, భీముని రాములు, మాచిడి లింగయ్య, కొండ్ర శ్రీనివాస్, వేగోల్లపు చిన్న శంకర్, తాటి శ్రీనివాస, ఆరెల్లి మల్లయ్య, మాచిడి కిష్టయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, మాచిడి బాపు, తాటి శ్రీదర్, తాటి శంకర్, మాచిడి బాపు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంగాయిపేట పెద్ద చెరువును పరిశీలించి కొబ్బరికాయ కొట్టిన

**అదనపు కలెక్టర్ నాగేష్ తాసిల్దార్ శ్రీనివాస్ చారి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని సంగాయపేట గ్రామంలో భారీ వానల నేపథ్యంలో పెద్ద చెరువు నిండుకుండల మారాయని సోమవారం నాడు అదనపు కలెక్టర్ నాగేష్ కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి పర్యటించి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా నన్ను 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి కాబట్టి ప్రజలు అత్యవసరం అయితేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ముఖ్యంగా మంజీర నది పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతులకు గ్రామ ప్రజలకు సుచించారు, ప్రజలు ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని అదనపు కలెక్టర్ నాగేష్ తెలిపారు , వర్షాలు గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్తలు పాటించాలని ఇంకో రెండు రోజులు భారి నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతర శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఏదైనా సమస్య ఉంటే మండల అధికారులకు సమాచారం ఇవ్వాలని అదనపు కలెక్టర్ నాగేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాన్వాడలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి - ఏడుగురిపై కేసు నమోదు

**- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుంది**

**- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామంలో రహస్య సమాచారం ఆధారంగా ఆదివారం రాత్రి బోయినిపల్లి పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని, రూ.1360 నగదు, 8 మొబైల్ ఫోన్లు, రెండు బైకులు, ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సులభ సంపాదన కోసం కొందరు జూదాలకు అలవాటు పడి ఆర్థికంగా,కుటుంబ పరంగా నాశనం అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పేకాట,బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని,పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, ప్రజలు ఇటువంటి ఘటనలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని



సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ పట్టణంలోని పసుపులేరు ప్రధాన రహదారిపై గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ...బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు.బహుజన వీరుడు పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన స్ఫూర్తిని అందరూ కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి.కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ అంజనేయులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, మాయ మల్లేశం,పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడమీది.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు చంద్రశేఖర్ గౌడ్, కిష్టయ్య, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీ చంద్రయ్యకు అభినందనల వెల్లువ

**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** జిల్లా అదనపు ఎస్పీ డి. చంద్రయ్య స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా జిల్లా న్యాయమూర్తి నీరజ కోర్టు ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కీసర పోలిస్టేషన్ పరిధిలో దారుణం

## రిహాబిలేషన్ సెంటర్ లో వ్యక్తిని కొట్టి చంపిన నిర్వాహకులు



కీసర (ప్రశ్నన్యూస్ )మత్తు తగ్గించి బాగు చేస్తారనుకుంటే చంపేశారు.కీసర పోలిస్టేషన్ పరిధిలోని ఎస్.వి నగర్ లో ఎటువంటి పర్మిషన్ లు లేకుండా రీహాబిలేషన్ సెంటర్ నిర్వహిస్తున్నారు.నేరెడ్మెట్ పోలిస్టేషన్ పరిధిలోని వినాయక్ నగర్ లోనివసించే కృష్ణ (50) అనే వ్యక్తి సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు గత కొన్నేండ్లుగా మధ్యానికి బానిసవడంతొ రీహాబిలేషన్ సెంటర్లో జాయిన్ చేశారు. సోమవారం ఉదయం కృష్ణ కూతురి కి రీహాబిలేషన్ సెంటర్ నిర్వాహకులు కాల్ చేసి రాత్రి సెంటర్ లో ఉన్న కొంతమంది కొట్టుక్కున్నారని, దాని వల్ల చనిపోయాడని చెప్పారన్నారు. కృష్ణతోపాటు రీహాబిలేషన్ సెంటర్ లో ఉన్న బాధితులపైకూడానిర్వాహకులు దాడి చేశారని బాధితులు తెలిపారు.విషయం తెలుసుకున్న కీసర పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహాయంతొ దర్యాప్తు చేస్తున్నారు.కొట్టిచంపిన నిర్వాహకులు పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. త్వరలో నిందితులను పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని పోలీసులు తెలిపారు.

# రూ.904 కోట్లతో రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల పనులు

- అమరావతిలోని కీలక ప్రాజెక్టులకు ఎస్పీవీ
- మంగళగిరిలో 'గోల్డ్ క్లస్టర్' కోసం భూ సమీకరణ
- సీఆర్డీఏ అథారిటీలో 9 ప్రతిపాదనలకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం



**అమరావతి(ప్రశ్న న్యూస్)** రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ అమోదించింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటి ఆమోదించింది. మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

### ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం

రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్స్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్ధిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వక్తలు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గంట శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు సభ్యులు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణ వీరత్వానికి ప్రతీక అంటూ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమన్నారు.బడుగుల ఆశాజ్యోతి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడీన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.

# అందరికీ అందుబాటులో'ప్రెస్ సేవా పోర్టల్'

- పి ఆర్ జి ఐ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ బవేజా
- కవాడిగూడ సీజీవో టవర్స్ పిఐబి ఆడిటోరియంలో ప్రచురణకర్తలకు ప్రెస్ సేవా పోర్టల్ వాడకంపై దిశా నిర్దేశం
- పారదర్శకత, వేగవంతమైన అనుమతులకు "సింగిల్ విండో సొల్యూషన్"గా ప్రెస్ సేవా పోర్టల్
- ప్రచురణకర్తల సమస్యలపై పిఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తలాప్' వర్క్‌షాప్ నిర్వహణ
- హాజరైన డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ అశుతోష్ మొహ్లే, పి ఐ బి హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గౌరవ్ శర్మ, పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ, గాయత్రి, శివ చరణ్ రెడ్డి
- ఏజెంట్లను నమ్మి ప్రచురణ కర్తలు మోసపోవద్దు



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) యోగేష్ బవేజా మాట్లాడుతూ ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. శృతి పాటిల్, పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్



నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. అశుతోష్ మొహ్లే, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. గౌరవ్ శర్మ, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు గాయత్రి, శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు నమ్మకద్రోహం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పెంచుతామన్న పెన్షన్ ముఖ్యమంత్రి పెంచరు, ప్రతిపక్షం అడుగరు .?
- కాబట్టే పేద వర్గాల బిడ్డగా పెన్షన్ కోసం కొట్లాడుతున్నాను
- రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చెయ్
- కాళ్లులేనోల్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ పైసలను ఎగగొట్టి రేవంత్ సర్కార్ దగా చేసింది
- సెప్టెంబర్ 09 డెడ్ లైన్.. 9 లోపు గనక పెన్షన్ పెంచాలీ లేనిచో
- లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిస్తాం
- పెరేడ్ గ్రౌండ్ సభకు సిద్ధం కండి.. పెన్షన్ ఎలా పెరుగదో చూసుకుందాం
- శంషాబాద్ లో పెన్షన్ దారుల సమావేశం లో
- ఎం ఆర్ పి ఎస్ నాయకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** కార్యక్రమానికి సభాధ్యక్షులు వి ఎచ్ పి నాయకులు హనుమంత్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 కి ఆంధ్రప్రదేశ్ లో లాగా పెంచి, తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్ పెంచకుండా నమ్మకద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకె సెప్టెంబర్ 9న లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిస్తున్నామని, సభకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి బంగ్లాలో పుట్టాడు, కేసీఆర్ గడిలో పుట్టాడు కాబట్టి వాళ్లకు పేదల బాధలు పట్టవు, నేను పూరి గుడిసెలో పుట్టాను, పేదల బాధలు నాకు తెలుసు కాబట్టే పెన్షన్ పెంచాలని పేదల కోసం రాష్ట్రం మొత్తం తిరుగుతున్నానని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేయూత పెన్షన్ 4 వేలు, వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం ఇస్తానన్న పెన్షన్ ఇవ్వకుండా నెలకు వచ్చే పెన్షన్ 2 వేల చొప్పున లెక్కేసిన నెలకు వెయ్యి కోట్లతో 21 నెలలుగా 21వేల కోట్ల రూపాయల డబ్బుల్ని వారికి ఖర్చు చేయకుండా దగా చేశారని అన్నారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే ప్రజల్ని గాలికి వదిలేసి పాలన చేసే ముఖ్యమంత్రికి పేదల గోస పట్టదా..? అని ప్రశ్నించారు. పెన్షన్ పై ఇచ్చిన హామీ ప్రకారం నిలబెట్టుకో.. హామీ అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పేద వర్గాల పెన్షన్ ను పెంచని ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీలు కూడా




అన్యాయం చేస్తున్నారని, అనేక అంశాల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించే పార్టీలకు ఈ కాళ్లు లేనోళ్ల, ముసలోళ్ళ సమస్యల మీద ఒక నిమిషం మాట్లాడే తీరిక లేదా అని ప్రశ్నించారు.. ఇప్పటికైనా ప్రతిపక్ష, విపక్ష పార్టీల మౌనం వీడాలని గుర్తు చేశారు.200 ఇస్తున్న పెన్షన్ 2 వేలకు పెరిగిందంటే, వికలాంగులకు 4 వేలు వస్తున్నాయంటే ఆది పాలకుల దయదక్షణ్యాల వల్ల కాదు, పార్టీల వల్లనో కాదు, పెన్షన్ పెంపు కోసం 13 ఏండ్ల కింద పాలకుల మెడలు వంచేలా లక్షలాది మందితో సభ పెట్టీ కొట్లాట చేస్తానే పెన్షన్ పెరిగిందని అన్నారు.భూస్వాములకు రైతు భరోసాకు, అభివృద్ధి పేరుతో వేల కోట్ల ఖర్చు పెడుతున్నప్పుడు, కాళ్ళు, కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయసు మీద పడిన వృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు, తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల, రక్త హీనత ఇతర రోగులకు ఎందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్ పెంచకుండ అన్యాయం చేస్తున్నావో ఆ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 9 డెడ్ లైన్, సెప్టెంబర్ 9 లోపు పెన్షన్ పెంపుతో పాటు మా 15డిమాండ్స్ తీర్చకపోతే, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పేదలకు ద్రోహం చేసిన వారికి పాలించే అర్హత లేదని, లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన మహాసభతో కుప్ప కూల్చుతామని, పింఛన్దారుల శక్తి ఏందో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.ఎం ఆర్ పి ఎస్ పోరాటం తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ, వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ 200 నుండి 1000, 1500, 2000 సాధించుకొని ఆంధ్రప్రదేశ్ లోనేడు 6000 సాధించడం జరిగిందని, ఆ స్ఫూర్తి తో తెలంగాణా లో కూడా పెన్షన్ 6000 కు, ఇతర డిమాండ్స్ సాధించేవరకు విశ్రమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, అధ్యక్షులు చెన్నగండు భాస్కర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ శంషాబాద్ నాయకులు పాల మహేశ్ మాదిగ, రాష్ట్ర బాధ్యులు రత్నం, పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపకుడు పాపన్న గౌడ్ స్ఫూర్తి నేటికీ ప్రేరణ

- గౌడ సంఘం అధ్యక్షులు : విక్కుర్తి నారాయణ గౌడ్
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



వేములవాడ (ప్రశ్న న్యూస్) గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో ఘనంగా నివాళులు అర్పించారు. బస్టాండ్ సెంటర్లో పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం అధ్యక్షులు విక్కుర్తి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ "బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి బహుజన రాజ్యం స్థాపించిన ధీరుడు పాపన్న గౌడ్. ఆయన పాలించిన కోటలను ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి" అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘ ప్రధాన కార్యదర్శి విక్కుర్తి బాబు,జవ్వాజి నరేందర్ గౌడ్, విక్కుర్తి సాయి బాబు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దేవయ్య గౌడ్, రవి గౌడ్, బాలా గౌడ్, శ్రీహరి గౌడ్, విక్కుర్తి లక్ష్మీ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ సోమవారం భక్తుల రద్దీ

## - ఆలయ ఈఓ రాధాబాయి సమీక్ష



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం ఆఖరు సోమవారం సందర్భంగా భక్తుల సందడి గణనీయంగా పెరిగింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈఓ రాధాబాయి స్వయంగా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె కోడెల క్యూలైన్లు,బ్రేక్ దర్శనం,ఉచిత దర్శనం క్యూలైన్లు, ధర్మగుండం,ఓపెన్ స్లాబ్ తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో ఆలయ సహాయక నిర్వాహణాధికారి బ్రహ్మన్న, ఎస్పీఎఫ్ శ్రీనివాస్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ




వేములవాడ (ప్రశ్న న్యూస్) ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో అనుపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాతృత్వంతో ముందుకు వచ్చిన ఎల్సీఐఎఫ్ కో-ఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్ ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గర్దాస్ విఠల్, క్లబ్ అధ్యక్షుడు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ డిక్షనరీ వాడకం విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానాన్ని పెంచుతుందని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బూక్య బన్నాజీ, క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహారెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్‌కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు 150 మంది విద్యార్థులకు డిక్షనరీలు అందజేశారు.

# శ్రావణ ఆఖరి సోమవారం

## - వేములవాడలో భక్తుల సందడి

- 53 వేలకు పైచిలుకు భక్తుల రాక
- ఆలయ ఈఓ : రాధాబాయి



వేములవాడ (ప్రశ్న న్యూస్) శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సోమవారం తెల్లవారుజామునే దర్శనాల కోసం క్యూలలో నిలబడి భక్తులు స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.



ఆలయ ప్రాంగణం నిండా భక్తుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో 53 వేలమందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ ఈఓ రాధాబాయి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈఓ సూచనల మేరకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన పాపన్న సేవలు చిరస్మరణీయం

- సంక్షేమం- అభివృద్ధి అనే రెండుకళ్ళతో ముందుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం
- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- అనుపురంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం,అనుపురం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ – పాపన్న గౌడ్ బహుజనుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ సమానత్వ సమాజం కోసం పోరాడారని,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన ప్రాణాలర్పణ చేసిన మహనీయుడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే ఆలోచనలతో ముందుకు సాగుతోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. రిజర్వేషన్లు అమలు అయితే ఉద్యోగాలు, విద్య,రాజకీయ రంగాల్లో బీసీలకు విశేష అవకాశాలు లభిస్తాయని అన్నారు. హైదరాబాద్‌లో కూడా పాపన్న గౌడ్ విగ్రహం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కలిసి భూమి పూజ నిర్వహించడం గర్వకారణమని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి అనే రెండు కళ్లతో ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

# నేతాజీకి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ - ఆది శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్ర్య సమరయోధుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం ఘన నివాళులు అర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లో ఏర్పాటు చేసిన నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన స్మారకార్థం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బ్రిటిష్ పాలనలో నలుగుతున్న ప్రజలకు అండగా నిలిచి, స్వాతంత్ర్యం కోసం పోరాటాన్ని మరింత వేగవంతం చేసిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్. ఆయన పోరాటస్ఫూర్తి దేశ యువతకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమే" అని కొనియాడారు.

# "రియల్ లైఫ్ విలన్" కాకాని ధర్మమహేష్: గౌతమి

- సినిమాల్లో హీరో,రియల్ లైఫ్ విలన్
- అదనపు కట్నం కోసం భార్యపై వేధింపులు
- హీరో ధర్మ మహేష్ పై గచ్చిబౌలిలో కేసు నమోదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సినిమా అదో మాయ ప్రపంచం. జీవితాన్నే పణంగ పెట్టి రంగుల అవతారాల్లో దర్శనమిస్తుంటారు తారలు. అదృష్టం బాగుంటే అందలం ఎక్కుతారు,లేకపోతే తలకిందులుగా ఆశలు అడియాశలు అవుతాయి. ఎందరో మహానుభావులు కొన్ని ఏండ్ల కృషి వారిని సిని రంగంలో నిలబెడుతుంది. మరి కొందరి జీవితాలు వెండితెర పై వారి జీవితం పండగ సమస్యలు వారి చూట్టూ నవగ్రహాలు గా బంధి అవుతాయి. ఈ మధ్య హాలీవుడ్,టాలీవుడ్లో తారలు తలుక్కున మెరిసి మాయమైపోతున్నారు. తిప్పికొడితే రెండు మూడు సినిమాలకే పరిమితమై అప్పులు పాలౌతున్నారు. రంగుల ప్రపంచంలో యువహీరోలు,హీరోయిన్ లు కలిసి రాని సినిమా జీవితం ఉంటే,ఆ ఊబిలో నుంచి బయటకు రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంత మందు అయితే ఆ కొవలో ఉన్నవారిని ఎంచుకొని జీవిత భాగస్వామ్యులు అవుతున్నారు. ఈ మధ్యనే సినీ అరంగేట్రం చేసిన కాకాని ధర్మ మహేష్ రీల్ లో హీరోగ కన్పిస్తూ, రియల్ లైఫ్ లో విలన్ గా వ్యవహరిస్తున్నారనిఆయన సతీమణి గౌతమి పోలీసులను ఆశ్రయించారు. సినిమాల్లో హీరో తన రియల్ లైఫ్ లో కట్టుకున్న భార్యకే విలన్ గా మారాడు ఓ ప్రబుద్ధుడు. ఈ మధ్య సినిమా అవకాశాలు పెరగడంతో జల్సాలు,షికార్లకు అలవాటు పడిన హీరో ధర్మ మహేష్ అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నాడంటూ అతని భార్య పోలీసులను ఆశ్రయించింది. దీంతో హీరో ధర్మా మహేష్ మీద గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింధూరం,డ్రింకర్ సాయి సినిమాలలో హీరోగా నటించిన ధర్మా మహేష్ అలియాస్ కాకాని ధర్మసత్య సాయి శ్రీనివాస మహేష్(30) మాదాపూర్ లోని ఫార్చ్యూన్ టవర్స్ లో నివాసం ఉంటున్నాడు. ధర్మ మహేష్ కు 2013లో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గౌతమి (31) తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం ప్రేమగా మారగా 2019 లో ఇద్దరు వివాహం చేసుకున్నారు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. గౌతమి,ఆమె తండ్రి అందించిన ఆర్థిక సహకారంతో ఇద్దరు కలిసి ఓ హెూటల్ ఫ్రాంచైజీ వ్యాపారాన్ని సైతం ప్రారంభించారు. కాగా ఈ మధ్యకాలంలో సినిమా అవకాశాలు పెరగడంతో జల్సాలకు అలవాటు పడిన ధర్మా మహేష్,యువతులతో తిరుగుతూ భార్యను వేధింపులకు గురి చేయసాగాడు. ప్రస్తుతం తన స్టేటస్ పెరిగిందని. అదనపు కట్నం కావాలంటూ ధర్మా మహేష్,(అత్తింటి వారు) అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారు. గౌతమి డబ్బుతో ప్రారంభించిన హెూటల్ ఫ్రాంచైజీ ని సైతం తన పేరు మీదకు మార్చుకున్న కాకాని ధర్మ మహేష్. భర్త అతని కుటుంబ సభ్యుల శారీరక, మానసిక వేధింపులకు విసిగిపోయిన భార్య గౌతమి పోలీసులను ఆశ్రయించింది. దీంతో గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్ లో హీరో ధర్మా మహేష్ మీద బి.ఎన్.ఎస్ యాక్ట్,సెక్షన్ 85, 115(2), 316(2), 351(2), 352, సెక్షన్ 4 ఆఫ్ డిపి యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ధర్మ మహేష్ గతంలో సైతం వేధింపుల గురి చేయడంతో పోలీసులను ఆశ్రయించగా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారని కానీ ధర్మా మహేష్ తీరు మారకపోవడంతో మరోసారి పోలీసులను ఆశ్రయించినట్లు గౌతమి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మీ దృశ్యం పదిలం

## మధుర స్మృతులు శాశ్వతం

## నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) అందమైన, అద్భుతమైన సన్నివేశాలను కెమెరాలో భద్రపరిస్తే జీవితకాలం పదిలంగానే ఉంటాయి. నాటి జ్ఞాపకాలను ఎల్లప్పుడూ తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చేవి ఫొటోలు. అపురూప బంధాలను, మధురమైన క్షణాలను అజరామరాం చేయడమే కాదు చరిత్రను



మేలుకొలిపే శక్తి ఫొటోలకు ఉంది. దృశ్యం క్షణకాలంలో చెరిగిపోతుంది. ఆ దృశ్యాన్ని బంధీ చేసేది, మధుర స్మృతులను శాశ్వతంగా నిలిపేది ఫొటోగ్రఫీ. ఏ శుభకార్యమైనా కెమెరా లేకుండా జరుపుకోవడం అనేది ఊహించని విషయమే. ఫొటోగ్రఫీ నాటి నుంచి నేటి వరకు అనేక ఆధునిక పోకడలను సొంతం చేసుకుంది. కెమెరాకు దాదాపు 186 సంవత్సరాలు నిండాయి. ఎన్నో ఏళ్ల క్రితం ప్రారంభమైన ఛాయా చిత్ర ప్రస్థానం ఎన్నో మార్పులు చెందింది. ప్రతి యేటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

### నేపథ్యం ఇది..

ఫొటోగ్రఫీ అనే పదం రెండు గ్రీక్ పదాల కలయిక నుంచి వచ్చింది. ఫోటో అంటే 'కాంతి'... గ్రాఫ్ అంటే రాయడం.. అంటే కాంతితో రాయడం అనే అర్థం వస్తుంది. 1820లో ఫొటో తీసే పరికరాన్ని ఫ్రెంచి శాస్త్రవేత్త జోసఫ్ నీస్ ఫోర్ తయారుచేసి తొలి ఫోటోను తీశారు. 1839 ఆగస్టు 18న ఫ్రాన్స్ కు చెందిన ఎల్ఎం డాగూరే సిల్వర్ అయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని శాశ్వతంగా ఉంచవచ్చని నిరూపించాడు. 1839 ఆగస్టు 19న ఈ విషయాన్ని ప్రపంచానికి చాటారు. 1839లో ఫ్రాన్స్ నుంచి ఇంగ్లాండుకు చేరితే అదే సమయంలో భారతదేశానికి వచ్చింది. 1961లో మొదటిసారి ఫోటో స్టూడియో ఏర్పాటు చేసి 1980లో కంప్యూటర్ రైజ్డ్ ప్రింటింగ్ మిషన్లతో కలర్ ఫొటోగ్రఫీ ప్రభంజనం మొదలైంది.

### సెల్ఫీ.. సెల్ఫీ

కెమెరా కనుగొన్నప్పటికీ మొదట ఫొటోలు తీయడం పెద్ద ప్రహసనంగానే ఉండేది. మొదట కెమెరా చాలా పెద్దదిగా ఉండేది. ఒక వాహనానికి అమర్చి ఫొటోలు తీసేవారు. ఇప్పుడు సెల్ఫోన్ రాగా, అందులో కెమెరా ఫోన్లతో ఫొటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వచ్చాయి. గతంలో ఫొటోలు తీసుకోవాలంటే కెమెరాలు, మరో వ్యక్తి అవసరం వచ్చేది. ఇప్పుడు సెల్ఫోన్ వల్ల ఫ్రంట్ కెమెరాతో సెల్ఫీల జోరందుకుంది.

### ఫొటోగ్రఫీ కోర్సులు..

ఫొటోగ్రఫీ ద్వారా విస్తృత అవకాశాలున్నాయి. వివిధ కంపెనీలకు ఫొటోగ్రాఫర్లు అవసరం ఉండగా, పత్రికల్లో ఫొటోగ్రాఫర్లుగా, సినిమా స్టూడియోల్లో కూడా అవకాశాలున్నాయి. ఫొటోగ్రఫీ కోర్సులు కూడా లభిస్తున్నాయి. జేఎన్టీయూలో బ్యాచిలర్స్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్, జేఎన్టీయూలో విజువల్ కమ్యూనికేషన్లో శిక్షణ, అంతే కాకుండా ప్రైవేటు సంస్థలు ఆన్లైన్ల ద్వారా కూడా కోర్సులు అందిస్తున్నారు.

### అద్భుతం.. ఆయన ఫొటోగ్రఫీ..

మేడ్చల్ పట్టణానికి చెందిన సీనియర్
ఫొటోగ్రాఫర్ పిల్ల లక్మణ్ ముదిరాజ్ ఫొటోగ్రఫీలో అద్భుతంగా రాణిస్తూ మంచి గుర్తింపు పొందాడు. గత 30 ఏళ్ళుగా కళాత్మక చిత్రాలు తీస్తూ ప్రశంసలు పొందుతున్నారు. పీఎల్ఆర్ పేరుతో వినూత్నమైన ఫొటోలు తీస్తూ మేడ్చల్ పట్టణంతో పాటు మండల ప్రజలను ఆకట్టుకుంటున్నాడు.

# గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:** గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ సూచించారు. రాష్టంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల శ్రీరామ్ సాగర్, కడెం ప్రాజెక్టులలో నీటి మట్టం గరిష్ట స్థాయి చేరడంతో ప్రాజెక్టుల నుండి నీటి విడుదల చేస్తున్న నేపథ్యంలో రాయికల్ మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలైన జగన్నాథపురం, నాయకపు గూడెం గోశాల గ్రామాలను జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎంపిడిఓ చిరంజీవి, ఎస్సై సుధీర్ రావు సందర్శించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కడెం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నందున...దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు వరదల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని, అధికారులు నీటి విడుదల సమాచారం ఇచ్చిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయాలని సూచించారు.

# సమాజాన్ని తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:** సమాజాన్ని తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తహశీల్దార్ ఉదయ్ అన్నారు. రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చిరంజీవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, వారు తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారా నాణ్యమైన విద్య అందించవచ్చని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు సాధించిన ప్రధానోపాధ్యాయులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు ప్రకటించారు. జిల్లా స్థాయికి ఎంపికైన 10ఉత్తమ బోధనోపకరణాలను రూపొందించిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుష్మ, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, జిల్లా రిసోర్స్ పర్సన్లు రాజేంధర్, మహేష్, ఉషకోల రాము, సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా కూలిన పెంకుటిల్లు - నిరాశ్రయులైన దళిత కుటుంబం

**- బాధిత కుటుంబానికి తక్షణసాయం**

**- ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి**

**- ప్రభుత్వానికి సిపీఎం పార్టీ విజ్ఞప్తి**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య దంపతుల పెంకుటిల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కూలిపోయింది. దీంతో నిరాశ్రయులై ఆ కుటుంబం తాత్కాలికంగా రోడ్డుపై తలదాచుకునే పరిస్థితి ఏర్పడింది. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబం రోజువారీ కూలీ పనులపై ఆధారపడుతూ జీవనం సాగిస్తోందని,కూలిపోయిన ఇల్లు మరమ్మత్తు చేయడానికి లేదా కొత్త ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన స్తోమత లేదని సిపిఎం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణమే ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి బాధిత కుటుంబం పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిపిఎం నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ కు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంచ అశోక్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లింగాపూర్ డబిల్ పూర్ గ్రామాల మధ్య రాకపోకల కు అంతరాయం

**- మేడ్చల్ మండలం పరిధిలోని ఇటీవల కురుస్తున్న వర్షాలకు పెరిగిన నీటిమట్టం**

**- శాశ్వత పరిష్కారం దిశగా బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానికుల విన్నపం**



మేడ్చల్( ప్రశ్న న్యూస్)భారీ వర్షాల నేపథ్యంలో డబిల్ పూర్ కుడి చెరువుకు వరదనీరు పోటెత్తడంతో లింగాపూర్ కల్వర్టుపై నుండి వరద నీరు భారీగా ప్రవహిస్తూ వాహనదారులకు అంతరాయం.,వరదల నేపథ్యంలో మేడ్చల్ సిఐ సత్యనారాయణ ఆదేశాల మేరకు లింగాపూర్ కల్వర్టు వద్ద భారీ గేట్స్ ని అమర్చి దారులను మూసివేసిన మేడ్చల్ పోలీసులు.లింగాపూర్ ,డబిల్ పూర్ వైపు వెళ్లే వాహన దారులు మేడ్చల్, రైల్వేస్టేషన్ వెనుక వైపు నుండి,దుండిగల్ వైపు వెళ్లే వాహనదారులు నూతన్ కల్ నుండి వెళ్లాలని సూచిస్తున్నారు మేడ్చల్ పోలీసులు.. ఈ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తమై జాగ్రత్తగా వ్యవహరించాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేస్తున్నారు మేడ్చల్ పోలీసులు,.

# అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల పోస్టులు భర్తీ చేయాలి

**సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ డిమాండ్**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులను భర్తీ చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జి. సునీత అధ్యక్షతన ధర్నాను నిర్వహించారు. సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్ పాల్గొని మాట్లాడుతూ విద్యా బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలనీ, విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని ఆధారంగా అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్ నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వరాదు. ఐ సి డి ఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ డ్యూటీ రద్దు చేయాలని, అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అల్వాల్ ప్రాజెక్ట్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కన్వీనర్ శివరాణి మాట్లాడుతూ గుజరాత్ హైకోర్టు ఉత్తర్వు ప్రకారం అంగన్వాడీ వర్కర్స్ కు హెల్పర్స్ కు గ్రేడ్ 3 గ్రేడ్ 4 ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, 45 ఐ ఎల్ సి సిఫార్సు అమలు చేయాలనీ కనీస వేతనం రూ. 26 వేలు పెన్షన్ 10000 ఈఎస్ఐపిఎఫ్ ఇవ్వాలనీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్లకు గ్రాడ్యుటి పై సుప్రీంకోర్టు ఆదేశాన్ని వెంటనే అమలు చేయాలనీ కోరారు. ఆరు సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య హక్కును అంగన్వాడీ కేంద్రాలు నోట్లో ఏజెన్సీలో ఉన్న మహిళలకు ప్రసాది ప్రయోజనాలు హక్కును నిర్బంధించడానికి ఒక చట్టాన్ని రూపొందించాలని కోరారు. ఎన్ ఈ పి ను ఉపసంహరించుకోవాలని విద్యాసంస్థ వ్యవస్థలో అనుబంధించకూడదని ఈసీసీ చట్టప్రకారం ఐసిడిఎస్ అంగన్వాడికంగా సంస్థగా పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

# ఈ అక్రమ నిర్మాణాలలో ఎవరి వాటా ఎంత.?

**- ఫిర్యాదు చేసిన స్పందించని డిప్యూటీ, జోనల్ కమిషనర్లు**

**- ఫిర్యాదులు చేసి చేసి విసిగి చెందుతున్న స్థానికులు**

**- నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయకుండా సెటిల్మెంట్లు చేస్తున్న చైన్ మెన్లు**

**- అక్రమ నిర్మాణాలపై చర్యలకు అధికారుల వెనకడుగు వెనుక లంచాలే కారణమా.?**











సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యత రాహిత్యం తో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చైన్ మెన్ ల కనుసైగల్లో గతంలో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయి, ప్రస్తుతం జరుగుతున్నాయి అయితే ఇటీవల కొత్తగా వచ్చిన ఏసీపి పావని వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బౌద్ధ నగర్ సితాపలమండి డివిజన్లో అక్రమ నిర్మాణాలకు కొదవలేదు. చిన్న గల్లీలో ఐదు అంతస్తులు ఆరంతస్తుల అక్రమ నిర్మాణాలు ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకొని కొంతమంది ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది లంచాలు దండుకొని మౌనం వహిస్తూ అక్రమ నిర్మాణాలకు కేవలం నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా చోద్యం చూడడం ఎంతవరకు సమంజసం అని జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయం భారీగా గండికోడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో పక్కింటి నెంబర్ 12%-11-%1153 మూడు భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటికి నోటీసులు జారీచేసి కూల్చివేతలు చేయకుండా లంచాలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది మౌనంగా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పక్కింటి నెంబర్ 12%-11-%1569 రహదారి విస్తరణ ఉండగా ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా అక్రమ సెల్లార్, అక్రమ అంతస్తులతో అక్రమ కమర్షియల్ నిర్మాణం చేస్తుంటే అధికారులు కూల్చివేతలు చేయకుండా లంచాలు తీసుకొని మౌనంగా ఉన్నారు. గతంలో ఇన్చార్జిగా ఉన్న ఏసీపి బాల శ్రీనివాస్ భారీగా అక్రమాలు పెంచి పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి ఏది ఏమైనా సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలతో చైన్ మెన్ లకు భారీగా ధనార్జన వచ్చి పడుతోంది. దానికి అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారో లేక బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తారో వేచి చూడాలి.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం: అశోక్ కుమార్ గౌడ్






ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కందిగంటి అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గోవా రాజ్ భవన్ లో ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ అశోక్ గజపతిరాజు కు ఉప్పల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న కార్యక్రమాల పై వివరించామని తెలంగాణలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో ఐటీ రంగంలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వం తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది కొండ్రోన్ పల్లి గిరిబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఐటీ రంగానికి ఎంతో ప్రాధాన్యత కల్పించి హైటెక్ సిటీని నిర్మించి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని, ఫ్లై ఓవర్లు నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను, కార్యక్రమాలను ఎప్పటికీ తెలంగాణ ప్రజలు గుర్తుంచుకుంటున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం చేయడానికి యువత ముందుకు రావాలని బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన తెలుగుదేశం పార్టీని ఎవరు మర్చిపోరని సామాన్యుడిని నాయకుడిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు వేణు, డాన్ బిక్షపతి, తిక్క ప్రకాష్, కొట్టాల బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో తీవ్ర విషాదం విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతి

**మృతి చెందిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం ప్రభుత్వం ప్రకటించాలి**

**విద్యుత్ శాఖ నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**









హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రామంతాపూర్లోని గోకులేనగర్ లో ఆదివారం అర్ధరాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్ రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45) ఉన్నట్లు గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు న్యాయం చేయాలంటూ స్థానికులు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించింది. అంతేకాక గాయపడిన వారికి వైద్యం అందించాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. స్థానికులు ప్రజా ప్రతినిధులు మృతి చెందిన కుటుంబాలకు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వ ప్రకటించాలని అలాగే మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, నేడు రామంతాపూర్ బంద్ కు పిలుపునిచ్చారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన విద్యుత్ శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# ఫ్లెక్సీలు పెట్టాలి.. చిల్లర పనులు చేయాలి

- ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేటర్ల ఫ్లెక్సీలు పెట్టి పర్యావరణంను భ్రష్టు పట్టించడమేనా
- పద్మారావు గౌడ్ కుమారుల ఫోటోలు పెట్టి చిల్లరగాళ్లు అక్రమాలకు పాదపడుతున్న వైనం
- ప్రజా ప్రతినిధుల వాళ్ల కుటుంబ ఫోటోలతో చిల్లర రాజకీయాలు చేస్తున్న పోకిరి గాళ్లు
- ఫ్లెక్సీలను తొలగించడంలో విఫలమవుతున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది
- సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఫ్లెక్సీలు పెట్టి సెటిల్మెంట్లకు పాల్పడుతున్న కేటుగాళ్లు
- సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణ కరువు




**సీతాఫలామండి (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయాలు వింతగా మారుతున్నాయి నాయకుల ఫ్లెక్సీలు వాళ్ల కింద కొంతమంది చెంచాగిరి చేసే పోకిరీలు, కేటుగాళ్లు ఫ్లెక్సీలు పెట్టుకొని పబ్బం గడుపుకుంటున్నారు. స్థానికంగా ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్, ఇతర ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వాళ్ళ పేరు చెప్పుకొని చిల్లర రాజకీయాలు అవినీతి అక్రమాలు చేయడం కొంతమంది చెంచా గాళ్ళకు అలవాటుగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఫ్లెక్సీల జోరు కనిపిస్తుంది. ఫ్లెక్సీలు వేయండి రాజకీయ నాయకులకు మనుబడలేదా వారిని ఎవరు గుర్తుపట్టారా మరి ఈ చిల్లర ఫ్లెక్సీల రాజకీయాలు ఏమిటో.? వాస్తవానికి మున్సిపల్ శాఖ ఫ్లెక్సీలను బ్యాండ్ చేసింది ఎక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన తొలగించడంతోపాటు వారికి జరిమానా విధించింది కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు దీనిపై కొన్ని సంవత్సరాలు ఉక్కు పాదం మోపారు తర్వాత ఉత్త పాదం కూడా మోపకుండా అభాసు పాలైనారు. ఒక దశలో కేటీఆర్ ఫ్లెక్సీలు లేకుంటే కార్యక్రమాలకు హాజరుకాని పరిస్థితి సైతం నెలకొన్నది అలా తన మాటను తానే నిలబెట్టుకో లేదన్న అపవాదు లేకపోలేదు. అయితే ఆయన విధించిన నియమనిబంధనలు ఇప్పటికీ మున్సిపల్ శాఖలో అలాగే కొనసాగుతున్నాయి కానీ అధికారులు ఎక్కడ వాటిని అమలు చేయడం లేదు. పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోతుందన్న ఆలోచన ఒక్క అధికారికి కూడా లేదు. అధికారులకు జీతాలు వచ్చాయా లంచాలు తీసుకున్నామా రాజకీయ నాయకులకు ఊడిగం చేసామా అన్నట్లుగా మారింది పరిస్థితి. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద మున్సిపల్ శాఖ ఉండి మరింత అధ్వానంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ శాఖ పై కనీస పట్టు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించడం లేదని మున్సిపల్ శాఖలో అనేక ఫిర్యాదులు వస్తున్న అధికారులు ఒక్కటి కూడా తీర్చక పోగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు మెసేజీలు చేస్తూ అవినీతి అంటే మున్సిపల్ శాఖ అన్నట్లుగా మార్చేశారు. సాక్షాత్ మున్సిపల్ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి వద్ద ఉన్న ఈ శాఖలో ఇంత అవినీతి ఉందంటే ఒక అంతా సిగ్గుచేటే ఎందుకంటే ఒక శాఖను కూడా ముఖ్యమంత్రి సక్రమంగా నిర్వహించకుంటే ఆయనకు చెడ్డపేరు రాక మంచి పేరు వస్తుందా.? ఇప్పుడు మున్సిపల్ శాఖ పై ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి లేదని ప్రతిపక్ష నాయకులు అవహేళన చేస్తున్న దానిని గాడిలో పెట్టాలన్న కనీస ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది.

### సికింద్రాబాద్ నియోజకవర్గం ఫ్లెక్సీ ల లొల్లి

సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఫ్లెక్సీల లొల్లి ఎలా ఉందంటే ఇక్కడ ఉన్న కొంతమంది చెంచా గాళ్లు పర్యావరణాన్ని దెబ్బతీస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ గొప్పగా ఫీల్ అవుతున్నారు. వాళ్లకు కనీస అవగాహన లేదా లేకుంటే వాతావరణంను భ్రష్టు పట్టించాలనుకుంటున్న వీళ్లు నాయకులుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారు. ఫ్లెక్సీలతో పర్యావరణం నాశనమైతుందని తెలిసిన ఈ చెంచా చిల్లర గాళ్లు ఫ్లెక్సీలు పెట్టి పర్యావరణానికి కీడు చేస్తు మనుషుల పరాణాలతో చెలగాటమాడుతున్నారు. వీటిని వెంటనే తొలగించవలసిన సికింద్రాబాద్ సర్కిల్ మున్సిపల్ అధికారులు వీళ్ళ ఛాయ పాణి ఖర్చుకు జై హుజూర్ అంటూ ఫ్లెక్సీలను వారాల కొద్ది ఇలాగే ఉంచుతున్నారు. అసలే ఇరుకు రోడ్లు దానిపై పెద్దపెద్ద ఫ్లెక్సీలు పాదాచారులకు వాహనదారులకు తప్పని తిప్పలు అయినా అధికారులకు కనిపించని సమస్యలు. స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కుమారులు రామేశ్వరరావు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కొంతమంది చిల్లరగాళ్లు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఆయన మన్నాలను పొందాలని ఏర్పాటు చేశారు. నాయకులపై అంత అభిమానం ఉంటే అన్నదానాలు చేయాలి కనీసం నలుగురి పేదవాళ్ల కడుపు అయిన నిండుతుంది కానీ ఫ్లెక్సీలు వేసి పర్యావరణాన్ని పాడు చేస్తే దేనికి మంచిది సమాజానికి మంచి చేసే ఏ నాయకుడు వీటిని ప్రోత్సహించరు మరి పొల్యూషన్ పెంచే ఈ చిల్లరగాళ్ల పనులు ఎందుకు.? అయితే ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆయన కుమారుల పేరుతో సికింద్రాబాద్ నియోజకవర్గంలో కొంతమంది చెంచా గాళ్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దానిని అడ్డుపెట్టుకొని అక్రమ దందాలు చేయడం, అక్రమ నిర్మాణాలను సహకరించడం, సెటిల్మెంట్లు చేయడం మున్సిపల్ అధికారులను భయభ్రాంతులకు గురిచేయడం ఇలా అనేక చిల్లర పనులు చేస్తున్నారు. దానితో పద్మారావు గౌడ్ కుమారులకు దానిని వలన వచ్చిన రూపాయి లాభం లేకపోగా వాళ్ళ పేరుతో అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నాయి సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా పేరు వాళ్ళది ఉపయోగించుకుంటూ అక్రమాలు చేయడం కొంతమంది చెంచా గాళ్ల పనిగా మారింది. వీళ్ళు చేసేది కేవలం వాళ్ల పుట్టినరోజులకు ఫ్లెక్సీలు వేయాలి అంతే వాళ్ళు దానిని అడ్డుపెట్టుకొని అసలు వాళ్ల పేరుని ఘోరంగా బదనాం చేస్తూ చిల్లర దందాలకు పాల్పడుతున్నారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు వాళ్ళ కుమారులకు తెలియక కాదు మరి వాళ్ళ పేరు రోజురోజుకీ దిగజారుస్తున్న వాళ్లు పై ఎందుకు ఇంత మక్కువ చూపిస్తున్నారన్న దానిపై వాళ్లకే తెలియాలి.

# మరో యుద్ధం జరగొచ్చు

## - అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్ (ప్రశ్న న్యూస్)** మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో ఎప్పుడైనా మరో యుద్ధం సంభవించవచ్చని ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత కీలకమైన సైనిక సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే తమ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ఇరాన్ ప్రస్తుతం శాంతియుత పరిస్థితుల్లో లేదని, యుద్ధ వాతావరణంలోనే ఉందని సఫావీ స్పష్టం చేశారు. “మేము శాంతి ఒప్పందంలో లేము, యుద్ధ స్థితిలో ఉన్నాము. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో మాకు ఎలాంటి ఒప్పందం లేదు. మరో యుద్ధం జరగవచ్చు, ఆ తర్వాత బహుశా యుద్ధాలు ఉండకపోవచ్చు” అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రపంచంలో బలహీనంగా ఉన్న దేశాలు నలిగిపోతాయని, అందుకే ఇరాన్ తనను తాను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ, దాడితో పాటు దౌత్య, మీడియా, క్షిపణి, డ్రోన్, సైబర్ రంగాల్లోనూ ఇరాన్ శక్తివంతంగా మారాలని సూచించారు. “మేము సైనికులుగా అత్యంత దారుణమైన పరిస్థితులను ఊహించే ప్రణాళికలు సిద్ధం చేస్తాం” అని యాహ్యా రహీమ్ సఫావీ తెలిపారు. ఈ వేసవిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల తర్వాత ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. జూన్‌లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు టెహ్రాన్‌లోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ సెంటర్లు, ఇతర స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడులతో ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. తమ దేశాన్ని నాశనం చేయాలనుకుంటున్న ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి ముప్పును తొలగించేందుకే ఈ ఆపరేషన్ ప్రారంభించామని ఆయన అన్నారు. అదే సమయంలో, ‘ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్’ పేరుతో జూన్‌లో ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న మూడు ప్రధాన అణు కేంద్రాలపై దాడులు చేసినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ కూడా ధృవీకరించింది. తాజాగా ఇరాన్ చేస్తున్న హెచ్చరికలతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ భయాలు నెలకొన్నాయి.

# కేబుల్ వైర్లు తొలగించిన విద్యుత్ శాఖ అధికారులు

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే స్తంభాలకు ఇష్ట రాజ్యాంగ వైర్లు
## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విచ్చలవిడిగా వైర్లు తొలగించని అధికారులు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణంలోని ప్రధాన రోడ్లు,వీధుల గుండా విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ ఇంటర్నెట్ వైర్లను విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. హైదరాబాదులోని రామంతపూర్ లో విద్యుత్ షాక్ తో గత రాత్రి 6 గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విద్యుత్ షాక్ తో మృతి చెందడానికి ప్రధాన కారణం కేబుల్ వైర్లె అని విద్యుత్ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ పట్టణంలోని ప్రధాన రోడ్లు వీధుల గుండా ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ ఇంటర్నెట్ వైర్లను తొలగించారు. అయితే ముందస్తు సమాచారం ఇవ్వకుండా కేబుల్ ఇంటర్నెట్ వైర్లను తొలగించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని కేబుల్ ఆపరేటర్లు శ్రీనివాస్ రాఘవేందర్,శ్రీనివాస్, నాయక్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తెలిపారు. ఈ చర్యలకు నిరసనగా మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మేడ్చల్ పట్టణంలో ఇంటర్నెట్ కేబుల్ టీవీ సేవలను పూర్తిగా నిలిపి వేస్తున్నామని వారు తెలిపారు.

# వాయుగుండం హెచ్చరిక

## అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న కుండపోత వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. విజయానంద్‌తో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను సీఎస్ ముఖ్యమంత్రికి వివరించారు. పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లను తక్షణమే అప్రమత్తం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎదురయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. “ప్రజలకు సమాచారం అందించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో వెంటనే ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి” అని ముఖ్యమంత్రి అన్నారు. వర్షాల తీవ్రత పెరిగితే విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని కూడా ఆయన సూచించారు. ముందస్తు సన్నద్ధత, అప్రమత్తతే మనల్ని కాపాడతాయని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

## ఖాళీ స్థలం... వ్యాధి కారకం

- రోడ్డుపైనే పారుతున్న మురుగు నీరు
- పట్టణాల్లోని ప్లాట్లలో నిలిచిపోతున్న వర్షపు నీరు
- దోమల ఆవాస కేంద్రాలుగా మారుతున్న గుంతలు
- పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల విస్తారంగా కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ చుట్టుపక్కల ఉన్న పురపాలక సంఘుల పరిధిలో ఉన్న పలు కాలనీలతో పాటు మేడ్చల్ పట్టణంలో భారీ వర్షానికి ఖాళీ స్థలాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో




దోమలు నిల్వ ఉండి, డ్రైనేజీ పొంగిపొర్లడంతో దుర్వాసన వెదజల్లుతున్న సమస్య ప్రజలను వేధిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరిగి మురుగుతో దోమలు వ్యాప్తి చెంది ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నుంచి దుర్వాసన, దోమలు, విష సర్పాలతో అవస్తలు పడుతున్నామని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మురుగు నీరు తోడై చెరువులుగా తలపిస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### చర్యలు తీసుకోవాలి..

ఖాళీ ప్లాట్లు తీసుకొని మురుగు నీరు, పిచ్చి మొక్కలు ఉన్న యజమానులపై పురపాలక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకునేలా నోటీసులు ఇవ్వాలని, నోటీసులకు స్పందించకపోతే చట్టపరమైన చర్యలకు సైతం వెనకాడొద్దని, ఖాళీ ప్లాట్ల సమీపాల్లో నివాసం ఉంటున్న ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్లు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రజల సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.

ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం పేరుకుపోవడంతో పాటు డ్రైనేజీలలో నుంచి మురుగునీరు పొంగిపొర్లుతుంది. దీంతో పొంగిపొర్లుతున్న నీరు కాస్త రోడ్లపై పారడంతో ఆ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు, వానదారులు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా డ్రైనేజీలలో ఉన్న చెత్త రోడ్లపైకి చేరుకుని తిష్టవేసినా సంబంధిత శానిటేషన్ సిబ్బంది పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అరకొరగా ఉన్న శానిటేషన్ సిబ్బందిని ఇతర పనులకు పురమాయించడంతో రోడ్లపైన డ్రైనేజీ కాల్వలు, ఇండ్ల మధ్యలో వర్షపు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల మ్యాన్ హెూల్స్ మూసుకుపోవడంతో నీరు అక్కడే నిలిచి ప్రమాదకరంగా ఉంది. చెత్తకుప్పలు, మురుగు నీటిపై దోమలు, ఈగలు, క్రిమి కీటకాలు ఆవాసాలు ఏర్పర్చుకోవడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

### ఖాళీ స్థలం... వ్యాధి కారకం..

మేడ్చల్, గుండ్లపోచంపల్లి, ఎల్లంపేట, షామీర్ పేట, దమ్మాయిగూడ, నాగారం ఇతర పురపాలక సంఘం పరిధిలోని




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588